**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.08-02-2013న మధ్యాహ్నము గం.03.00లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/142- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.297, ది.14-11-2012లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 41.944% నుండి 47.936% వరకు పెంచుతూ, ది.01-07-2012 నుండి 31-10-2012 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-11-2012 నుండి నగదు రూపములో జీతముతోపాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను మరియు సదరు జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.C1-111204 / 2010).

2/143- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.298, ది.15-11-2012 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 41.944% నుండి 47.936% వరకు పెంచుతూ, ది.01-07-2012 నుండి 31-10-2012 వరకు అరియర్సు చెల్లించుటకు మరియు నవంబరు 2012లో చెల్లించబడు పింఛను డిసెంబరు 2012 నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున, గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.298, ది.15-11-2012 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-16603 / 2006).

3/144- శ్రీ కె.సురేంద్ర కుమార్, జూనియర్ అసిస్టెంట్ విజయవాడ నగరపాలక సంస్థలోని పరిపాలనా విభాగములో సి-6 గుమాస్తాగా పనిచేయుచున్న కాలము నందు వారిని సి-5 సీటుకు ఇన్‌ఛార్జి గుమాస్తాగా తాత్కాలికముగా పనిచేయవలసినదిగా ఆదేశించడమైనది. సదరు కాలము నందు హెల్పరుగా పనిచేయుచున్న శ్రీ వై.గణపతి రెడ్డికు వైర్‌మెన్‌గా ప్రమోషన్ ఇచ్చు విషయములో మరియు శ్రీ యస్.వెంకటేశ్వర రావు, వాచ్‌మెన్ శ్రీ పి.దానయ్య, టర్న్‌కాక్ మరియు శ్రీ యస్.భాస్కరరావు, టర్న్‌కాకులకు పైపులైన్ ఫిట్టర్లుగా ప్రమోషన్లు యిచ్చు విషయములో కమీషనర్ గారి ఆమోదము లేకున్నప్పటికీ, కమీషనరు గారి అనుమతి ఉన్నట్లుగా తెలుపుతూ ప్రమోషన్లు అమలు చేయుట జరిగినది. అంతేకాకుండా శ్రీ కె.సురేంద్ర కుమార్, జూనియర్ అసిస్టెంట్ తన సీటు అనగా సి-6 సీటుకు సంబంధించి లోకాయుక్త కేసు నెం.2158/10 నందు సకాలములో రిపోర్టు పంపని కారణముగా కమీషనర్ గారు స్వయముగా లోకాయుక్త వారి ముందు హాజరు కావలసినదిగా సమన్లు జారీ చేయుట జరిగినది.

అందుపై తెలిపిన ప్రమోషనుల విషయములో కమీషనర్ గారి అనుమతి లేకుండానే ప్రమోషన్లు యిచ్చుటకు బాధ్యులైనందున మరియు లోకాయుక్త కేసు నందు రిపోర్టును సకాలములో పంపనందులకుగాను శ్రీ కె.సురేంద్ర కుమార్, జూనియర్ అసిస్టెంట్ పై ఎ.పి. కాండక్టు (సి.సి.ఎ) రూల్సు, 1991 ననుసరించి ఆరోపణలను బనాయించి, సదరు ఆరోపణలపై విచారణ జరుపుగా, వారిపై మోపబడిన ఆరోపనలు రుజువైనందున క్రమశిక్షణా చర్యగా 2 వార్షిక ఇంక్రిమెంట్లను తాత్కాలిక ప్రాతిపదికపై నిలుపుదల చేయడమైనది. అందుపై సదరు ఇంక్రిమెంట్లు నిలుపుదల చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దుపరచవలసినదిగా కోరుతూ శ్రీ కె.సురేంద్ర కుమార్, జూనియర్ అసిస్టెంట్ అప్పీలు దాఖలు చేసినారు.

హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ యాక్టు సెక్షన్ 141 (4) ప్రకారము జూనియర్ అసిస్టెంటు స్థాయి హోదా ఉద్యోగులకు కౌన్సిల్ వారు అప్పిలేటు అధారిటీ అయినందున, శ్రీ కె.సురేంద్ర కుమార్, జూనియర్ అసిస్టెంట్‌కు విధించిన శిక్షను రద్దుపరచు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. సి24-125449/2012)

4/145- సర్కిల్-2 విజయవాడ నగరపాలక సంస్థ నందు గల కేదారేశ్వరిపేట ఎర్రకట్టపై 800 యం.యం. డయా సి.ఐ. మంచినీటి పైపు లైను మార్చుటకు 13వ ఆర్థిక ప్రణాళిక 2012-13 నందు 190 లక్షలు కేటాయించినారు. పై తెలిపిన పని నిమిత్తము టెండర్లు పలుమార్లు పిలిచిన ఏ కాంట్రాక్టరు టెండర్లు వేయలేదు. కావున పై తెలిపిన పనిని కొత్త ఎస్.ఎస్.ఆర్. 2012-13తో అంచనాలను రివైజుడ్ చేసినాము. అది 190 లక్షల నుండి 231 లక్షలకు పెరిగినది. అనగా 41 లక్షలు అదనముగా కావలసియున్నది.

13వ ఆర్థిక ప్రణాళిక 2011-12లో సత్యనారాయణపురంలో గల శివాలయము వద్ద డ్రైయిన్స్ ఏర్పాటు చేయుటకు 42 లక్షలు మంజూరు కాబడినది. కానీ అచ్చట స్థానిక ప్రజలు అభ్యంతరము తెలియచేసినందులకు ఆ పనిని రద్దు చేయుటకు నిర్ణయించటం జరిగినది. కావున 13వ ఆర్థిక ప్రణాళిక రద్దు చేయుటకు నిర్ణయం కాబడిన పని నిమిత్తం కేటాయించిన 42 లక్షలు ఎర్రకట్టపై 800 యం.యం. డయా సి.ఐ. మంచినీటి పైపులు ఏర్పాటు చేయుటకు కేటాయించవలసినదిగా కమీషనర్ మరియు పురపాలక సంచాలకులు, హైదరాబాదు వారిని కోరుతూ వ్రాసిన ఉత్తర్వులు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.ఎ.11-123468/2012).

5/146- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల యన్.టి.ఆర్ షాపింగు కాంప్లెక్సు మరియు అన్సారీ పార్కుల నందు వాణిజ్య సముదాయములు పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్ షిప్ (PPP) పద్ధతిపై నిర్మాణములను చేపట్టుటకు నిర్ణయించడమైనది. ప్రస్తుత నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సదరు పనులను పబ్లిక్, ప్రవేట్ భాగస్వామ్య పద్ధతిపై పనులను చేపట్టదలచినది.

సదరు ప్రతిపాదనలకు ది వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు గారు, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారినుండి ఈ దిగువ తెలిపిన పనులకు గాను ట్రాన్సెక్షన్ అడ్వైజరి సర్వీసెస్ తీసుకొనవలసియున్నది.

- ఫైనాన్షియల్
- టెక్నికల్
- లీగల్ కన్సల్టెన్సీ
- ప్రిపరేషన్ ఆఫ్ డాక్యుమెంట్స్
- బిడ్డర్‌ని ఏర్పాటు చేయుట

పైన పేర్కొన్న సర్వీసెస్‌ను తీసుకొనుటకు మరియు 30% అదనముగా (కన్సల్టెన్సీ ఫీజుపై) INCAP వారికి చెల్లించుటకు మరియు ప్రభుత్వము నుండి PPP పద్ధతిపై చేపట్టుటకు అనుమతి కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది. (ఆర్.సి. ఇ9-106134/2013)

6/147- శ్రీమతి వి.లక్ష్మీ విఠల్, పి.ఎస్.ఎం.సి. గర్ల్స్ హైస్కూలు, ఒన్ టౌన్ నందు ఎస్.ఏ. (ఎన్.ఎస్.) గా పనిచేయుచూ తన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా, ది.30-11-2012 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. అందుపై ఈ ఆఫీసు వారు ది.25-10-2012న గల నోటీసులో స్వచ్ఛంద పదవీ విరమణ విషయమై మరియొక్కసారి ఆలోచించి, నిర్ణయము తీసుకోవలసినదిగా కోరగా, ది.29-10-2012వ తేదీతో గల ఆమె లేఖలో శ్రీమతి వి.లక్ష్మీ విఠల్, ఎస్.ఏ.(ఎన్.ఎస్.) గారు తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు కుటుంబ సభ్యులతో పునరాలోచనచేసి, స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకున్న కారణముగా తనను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కనుక, శ్రీమతి వి.లక్ష్మీ విఠల్, ఎస్.ఏ.(ఎన్.ఎస్.) గారిని ది.30-11-2012న ఆమె యొక్క అభ్యర్థనను పరిగణనలోనికి తీసుకొని, ఆమెను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతిస్తూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవటమైనది. (ఆర్.సి.కె3-142066/12).

7/148- శ్రీమతి యం.గ్రేస్ విజయ, ఎస్.జి.టి. ది.31-10-2012వ తేదీన తన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ది.31-01-2013 తేదీ నాటికి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

అందుపై పదవీ విరమణ విషయమై మరియొకసారి పునరాలోచన చేయవలసినదిగా నోటీసు యివ్వడమైనది. దాని మీదట తన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా పదవీ విరమణ చేయుటకు సిద్ధపడియున్నానని తెలియజేసియున్నారు.

కావున, శ్రీమతి యం.గ్రేస్ విజయ, ఎస్.జి.టి. అభ్యర్థన మేరకు ది.31-01-2013 సాయంత్రము పదవీ విరమణ చేయు విషయమై కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఉంచబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.కె1-152948/2012).

8/149- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్‌సింగ్ నగర్ నందు గల మాకినేని బసవపున్నయ్య నగరపాలక సంస్థ స్టేడియం ప్రస్తుతం అన్ని రకముల క్రీడలు మరియు ఇతర కార్యక్రమములు చేపట్టుటకు అనువుగా లేనందుననూ, ప్రస్తుత పరిస్థితులలో అభివృద్ధిపరచుటకు నగరపాలక సంస్థలో తగిన నిధులు లేనందున, సదరు స్టేడియంను డైరెక్టరు, స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి స్వాధీనపరచవలసినదిగా ఆ నియోజక వర్గపు గౌరవ ఎం.ఎల్.ఏ., గౌరైన శ్రీ మల్లాది విష్ణువర్ధన రావు గారు కోరియున్నారు.

అందుపై నగరపాలక సంస్థ రికార్డులను పరిశీలించగా సర్వే నెం.289 (పాత సర్వే నెం.17 పార్టు) ఎల్.పి. నెం.47/74 డి.టి. మరియు సి.పి. హైదరాబాద్ వారి అనుమతి పొందిన బలహీన వర్గాల ఇండ్ల స్థలములకుగాను సేకరించినటువంటి 300 ఎకరముల లే-అవుట్ నందు ఓపెన్ స్థలము, హైస్కూలు నిర్మాణమునకు కేటాయించిన స్థలముగా యున్నది. సుమారు 41.333 చ.గ.లు స్థలములో 32.231 చ.గ.లు స్థలము స్టేడియంగా నిర్మించబడినది. మరియు మిగిలిన స్థలములో వివేకానంద మునిసిపల్ ఉన్నత పాఠశాలగా నిర్వహించబడుచున్నది.

కావున, సదరు స్టేడియంను స్పోర్ట్సు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యములో నిర్మాణముచేసి అభివృద్ధిపరచి తిరిగి నగరపాలక సంస్థకు అప్పగించు విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను కార్పోరేషన్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. జి1-161977 / 2012).

9/150- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లబ్బీపేట బృందావన కాలనీలోని A. Block నందు 1532 చ.గ.ల స్థలములో గల (ఆఫీసర్సు క్వార్టర్స్) నిరుపయోగంగా వుండి ఎ విధమైన ఆదాయము లేక, నివాసయోగ్యముగా లేక పోవుట వలన సదరు క్వార్టర్సు స్థానే రెసిడెన్షియల్ అపార్టుమెంట్లను. బిల్డ్ మరియు షేర్, PPP విధానములో నిర్మించు ప్రతిపాదన ది.01.10.2007 వ తేది గల జి.ఒ. ఆర్.టి.నెం.1202 నందు ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. పై స్థలములో నిర్మించబడిన మొత్తం 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ప్లాట్స్‌లో 50% నగర పాలక సంస్థకు మిగిలిన 50% బిల్డర్ స్వాదీన పరచుకొని విక్రయించుకొనే ప్రతి పాదనతో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట ప్రైవేట్ లిమిటెడ్ వారిచే అపార్టుమెంట్లు నిర్మాణము జరిగి నగరపాలక సంస్థకు 05.05.2012 తేదిన తెలియజేయడమైనది.

బిల్డర్ వాటా 15 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ప్లాట్స్ బిల్డర్‌చే విక్రయించబడినవి. సదరు మిగిలిన 15 ప్లాట్స్‌ను నగరపాలక సంస్థ వివిధ శాఖలకు చెందిన అదిపతులకు అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు నిర్ణయించబడినవి అయితే వాటిని అద్దెకు తీసికొనుటకు అధికారులు ఎవ్వరు ముందుకు రానందున అవి ప్రస్తుతము ఖాళీగా నిరుపయోగముగా పడివున్నవి. వాటి నుండి ఎటువంటి ఆదాయము వచ్చుట లేదనియు అందువలన నగరపాలక సంస్థ ఆదాయము కోల్పోవుట జరుగుచున్నది.

పై పరిస్థితులలో సదరు 15 ప్లాట్స్ (3 బెడ్ రూమ్స్ ప్లాట్స్ 11 నెం, 2 బెడ్ రూమ్స్ ప్లాట్స్ 4 నెం.) ప్రస్తుత మార్కెట్ విలువను అనుసరించి సీల్డుకొటేషన్ కమ్ ఒపన్ ఆక్షన్ విక్రయించినట్లయితే, విక్రయించుట వలన వచ్చు ఆదాయము నగరపాలక సంస్థకు అవసరమైన అర్థిక వనరులను పెంపొందించుటకు ఉపయోగించుకొనవచ్చునని.

కావున పై 15 అపార్టుమెంట్ ప్లాట్స్ సీల్డు కొటేషన్ కమ్ ఒపన్ ఆక్షన్ పద్ధతిలో ప్రభుత్వము వారి అనుమతితో విక్రయించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (N3-44842/2005)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.23-02-2013న ఉదయము గం.10.30లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము.**

1/151- తహాశిల్దారు, విజయవాడ అర్బన్ వారి నెం.బి.877/2011, ది.17.01.2013 గల లేఖలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఆర్.ఎస్. నెం.4/3, 5/3 మరియు 7/2 మొదలయిన వాటిలోని పటమటలోని ఎ.7.00 మరియు ఎ.2.66 సెంట్లు స్థలము స్కూల్ అఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ కళాశాల వారికి కేటాయించుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారి సమ్మతిని పంపవలసినదిగా కోరియున్నారు.

జిల్లా కలెక్టరు, కృష్ణా జిల్లా వారి నెం.E6-3249/2009, ది.11.02.2013 గల లేఖ R.D.O., విజయవాడ వారికి వ్రాయుచూ చీఫ్ కమీషనరు ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషను, హైదరాబాదు వారు సదరు స్థలము అనగా పటమటలోని ఎ.7.00 సెంట్లు మరియు ఎ.2.66 సెంట్లు మొత్తం ఎ.9.66 సెంట్లు స్థలము స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ వారికి కేటాయించుటకు ఈ క్రింది రికార్డులను పంపవలసినదిగా కోరియున్నట్లు తెలియచేయుచూ, సదరు రికార్డులు పంపవలసినదిగా కోరినారు.

1) సదరు స్థలము మార్కెట్టు విలువ
2) లోకలు ఎంక్వయిరీ ప్రకారము ప్రైవేటింగు మార్కెట్టు విలువ
3) విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు తీర్మానము

సదరు పైన తెలిపిన అంశములలో మూడవ అంశము సదరు స్థలము స్కూల్ అఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ వారికి కేటాయించుటపై విజయవాడ నగరపాలక సంస్థ వారి సమ్మతి తెలుపుటకు కౌన్సిల్ ఆమోదము పంపుట గురించి.

ఇందుపై ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారి ఆదేశముల ప్రకారము సదరు ఆర్.ఎస్.నెం.4/3, 5/3 మరియు 7/2 ఆమోదించబడిన మాస్టరు ప్లాను ప్రకారము land use ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల/ఇన్‌స్టిట్యూషనల్‌గా earmark కాబడి ఎటువంటి మాస్టరు ప్లాను రోడ్లు సదరు భూమి గుండా పోవుట లేదు మరియు సదరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఎ.7.00 సెంట్లు మరియు ఎ.2.66 సెంట్లు మొత్తము ఎ.9.66 సెంట్లు స్థలము స్కూల్ ఆఫ్ ప్లానింగు అండ్ ఆర్కిటెక్ వారికి కేటాయించుట పై కౌన్సిలు వారి నిర్ణయము కోరుతూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-139048/2012)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.08-02-2013 మరియు ది.23-02-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి

### ది.08-02-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/142 - సదరు అంశముపై ది.15-2-2013న నిర్ణయము తీసుకొనుటకు తీర్మానించడమైనది.
సుమారుగా దీని నిమిత్తం రూ.2,02,40,408/-లు ఖర్చు అగునని తెలియజేసినందున రికార్డు చేయడమైనది.

2/143 - సదరు అంశముపై ది.15-2-2013న నిర్ణయము తీసుకొనుటకు తీర్మానించడమైనది.
సుమారుగా దీని నిమిత్తం రూ.43,74,864/-లు ఖర్చు అగునని తెలియజేసినందున రికార్డు చేయడమైనది.

3/144 - ఆరోపణలు తీవ్రమైనందున, ఆఫీసు వారు ఇచ్చిన పనిష్మెంటును నిర్ధారించుచూ తీర్మానించడమైనది.

4/145 - ఆమోదించుచూ ఎలక్షన్ కోడ్ అమలులో వున్నందున, ఎలక్షన్ ప్రాసెస్ ముగిసిన పిమ్మట ప్రభుత్వము వారి నిర్ణయమును తెలియజేయవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

5/146 - ఎన్నికల కోడ్ అమలులో వున్నందున, ప్రస్తుతము సదరు ప్రతిపాదన నిలుపుదల చేయడమైనది.

6/147 మరియు 7/148 - ఆమోదించడమైనది.

8/149 - ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నిర్వహణలో ప్రస్తుతము అమలుపర్చుచున్న విధానము మరియు నగరపాలక సంస్థ వారు అనుసరించవలసిన పద్ధతి గురించి DSO గారితో సంప్రదించిన పిదప, మాకినేని బసవ పున్నయ్య స్టేడియంను నగరపాలక సంస్థ మరియు DSO గార్ల సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించుటకు మరియు సదరు స్టేడియంపై సంపూర్ణ యాజమాన్యపు హక్కులు విజయవాడ నగరపాలక సంస్థ వారికే చెందియుండునట్లుగా ఆమోదించుచూ తీర్మానించడమైనది.

9/150 - తిరస్కరించడమైనది.

:: 2 ::

## <u>డి.23-02-2013న జరిగిన కౌన్సిల్ తీర్మానము</u>

1/151 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా.బుద్ధ ప్రకాష్ యం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.